ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 28.03.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో లాక్ డౌన్ పరిస్థితులు అసలే లేవని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.
2. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
3. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూనే, ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.
4. భద్రాచలంలో శ్రీరామ మహా పట్టాభిషేకం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు

**కిషన్ రెడ్డి**

దేశంలో లాక్ డౌన్ పరిస్థితులు అసలే లేవనికేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలు ఎవరూభయపడవద్దని భారత ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో పెట్రోల్, డీజిల్, CNG, LPG సరఫరా, లభ్యత ప్రస్తుత పరిస్థితులపైచర్చించేందుకు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, డీలర్స్అసోసియేషన్స్‌తో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఈరోజు హైదరాబాద్ లోని CGO టవర్స్ లో సమావేశం అయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. కొద్దిరోజుల పాటు ప్రజలు భయపడి అవసరానికి మించి పెట్రోల్, డీజిల్, గ్యాస్సిలిండర్లు నిల్వ చేసుకున్నారని, ఫలితంగా డిమాండ్ పెరిగిందన్నారు.ఇప్పుడు పరిస్థితి సాధారణ స్థితికి చేరిందని చెప్పారు. దేశంలో ఇంధన ధరలు పెరిగేఅవకాశం లేదన్నారు.

(సౌండ్ బైట్ – కిషన్ రెడ్డి, కేంద్రమంత్రి)

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీయూష్ మిట్టల్ మాట్లాడుతూ... రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, LPG కొరత అసలు లేదని చెప్పారు. డిమాండ్ కి తగినట్టుపంపిణీ చేస్తున్నామని తెలిపారు.

(జీఎస్)

**సీఎం-అంగన్ వాడీ**

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే మూడేళ్లలో రాష్ట్రంలో అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు సొంత భవాల్లో కొనసాగేలా కార్యాచరణను సిద్ధం చేయాలన్నారు. అంగన్‌వాడీ చిన్నారులకు అల్పాహార పథకం “తొలి ముద్ద”ను ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

డెస్క్

**సీఎం-మైనింగ్**

రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే అక్రమ మైనింగ్, ఇసుక తవ్వకాలను ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించబోమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి జరిగిన మైనింగ్, ఇసుక తవ్వకాలపై విచారణకు సిద్ధమని తెలిపారు. శాసన సభలో గనుల శాఖపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి మాట్లాడారు. 2014 జూన్ 2 నుంచి జరిగినమైనింగ్ వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపి, వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో నివేదిక ప్రవేశపెడతామని ప్రకటించారు. సిరిసిల్లజిల్లా నేరెళ్లలో ఇసుక అక్రమాలు, ఎస్సీలపై జరిగిన దాడులతో పాటు గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై కఠినచర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంతకుముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్

రావుమాట్లాడుతూ గనుల శాఖలో కుంభకోణాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కాగా, ప్రతిపక్ష సభ్యుల నిరసన మధ్యే 8 పద్దులకు శాసనసభ ఆమోదం తెలిపింది. అనంతరం శాసనసభ రేపటికి వాయిదా పడింది.

(డెస్క్)

**మెట్రో-సీఎం**

ప్రజా ప్రయోజనాలే పరమావధిగా హైదారాబాద్ మెట్రో రెండో దశను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్ర రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఉన్న 69 కిలో మీటర్ల మెట్రోకు అదనంగా, ఫేజ్-2ఏ కింద 76.4 కిలో మీటర్లు, ఫేజ్-2బి కింద 86.1 కిలో మీటర్ల మేర నిర్మాణ పనుల కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు శాసనసభలో వెల్లడించారు. మరోవైపు రెండో దశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ప్రభుత్వం కోరినప్పటికీ, L&T సుముఖంగా లేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

(పీటీసీ, హైదరాబాద్)

**ఆర్టీసీ-పొన్నం ప్రభాకర్**

రాష్ట్రంలో రవాణా శాఖ అభివృద్ధి దిశగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, చెక్ పోస్టులను రద్దు చేసి పారదర్శక సేవలను అందజేస్తున్నామని ఆ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో వచ్చే రెండు సంవత్సరాల్లో 2 వేల 800 ఈవీ బస్సులను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నామని శాసన సభలో తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూనే, ఆర్టీసీ ఉద్యోగులసంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని భరోసా ఇచ్చారు.

(డెస్క్)

**భద్రాచలం**

భద్రాచలం ఆలయంలో శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సతీ సమేతంగా హాజరై స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం ఐటీడీఏ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గిరిమార్ట్ ను గవర్నర్ ప్రారంభించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. భద్రాచలం  ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని స్పష్టం చేశారు.

సౌంట్ బైట్ ... తుమ్మల నాగేశ్వరరావు

పీటీసీ – భద్రాద్రి కొత్తగూడెం

**సిరిసిల్ల-బండి సంజయ్**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన VB-G RAM G పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లి, ముస్తాబాద్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. VB-G RAM G పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం సరిగ్గా అమలు చేయడం లేదని విమర్శించారు.

సౌండ్ బైట్ ... బండి సంజయ్

పీటీసీ, సిరిసిల్ల

**మెదక్-ధాన్యం**

మెదక్ జిల్లాలో ఏప్రిల్ 1 నుంచి యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 413 కొనుగోలు కేంద్రాల ద్వారా 4.45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఆమె సూచించారు.

పీటీసీ, మెదక్

**మంచిర్యాల-లోక్ అదాలత్**

ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడంలో లోక్ అదాలత్ కీలకపాత్ర పోషిస్తుందని మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట కోర్టు జూనియర్ సివిల్ జడ్జి సాయికిరణ్ తెలిపారు. దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సౌండ్ బైట్ ... జడ్జి సాయి కిరణ్

పీటీసీ, మంచిర్యాల

**నిర్మల్-అవార్డు**

నిర్మల్ జిల్లాలో మహిళలు, విద్యార్థుల భద్రత కోసం ప్రవేశపెట్టిన వినూత్న కార్యక్రమం 'పోలీస్ అక్క' జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ఈ కార్యక్రమం సాధించిన విశిష్ట ఫలితాలకు గాను ప్రతిష్టాత్మకమైన స్కోచ్ అవార్డుకు ఎంపికవగా, జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఈరోజు ఢిల్లీలో ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

పీటీసీ, నిర్మల్

**కామారెడ్డి-కలెక్టర్**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ను పరిశీలించారు.

పీటీసీ, కామారెడ్డి

**జోగులాంబ-పాఠశాల విద్య**

జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రాథమిక స్థాయి విద్యార్థులకు ఉన్నత పాఠశాల వాతావరణంపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర విద్యాశాఖ 'ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్' కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ పథకంలోభాగంగా జిల్లాలోని ఇందువాసి, నందిన్నె, ఆరగిద్ద వంటి 10 పాఠశాలలను ఎంపిక చేసింది

పీటీసీ, గద్వాల

**జోగులాంబ-పంట సర్వే**

జోగులాంబ గద్వాల జిల్లాలో పంటల నమోదు, డిజిటల్క్రాప్ సర్వే ప్రక్రియ గత 20 రోజులుగా వేగంగా కొనసాగుతోంది. రైతులు తమ పొలాల వద్ద అందుబాటులో ఉండి ఆధార్ నంబర్, పంట వివరాలను అందించి సహకరించాలని జిల్లా వ్యవసాయ అధికారి వీరప్ప కోరారు.

పీటీసీ, జోగులాంబ

**నిర్మల్-అవార్డులు**

నిర్మల్ జిల్లాకు చెందిన చారిత్రాత్మక కొయ్యబొమ్మల పరిరక్షణ కోసం చేపట్టిన 'పొనికి వనం' పెంపకం, వైద్య ఆరోగ్య శాఖ అమలు చేస్తున్న 'అమ్మ రక్షిత' కార్యక్రమాలు ప్రతిష్టాత్మకమైన స్కోచ్ అవార్డులకు ఎంపికయ్యాయి. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, వైద్యాధికారి రాజేందర్ లతో కలిసి పురస్కారాలను స్వీకరించారు.

పీటీసీ, నిర్మల్

**కామారెడ్డి-మున్సిపల్**

కామారెడ్డి మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో కౌన్సిలర్లు అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, టీపీఓ గిరిధర్‌ను సరెండర్ చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి అధ్యక్షతన జరిగినఈ సమావేశంలో, స్థానిక సమస్యల పట్ల కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఫోన్ చేసినా స్పందించడం లేదని కౌన్సిలర్లు విమర్శించారు.

పీటీసీ, కామారెడ్డి

**మహబూబ్ నగర్-లోక్ అదాలత్**

మహబూబ్‌నగర్ జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి. సామ్ కోషి, జస్టిస్ ఎన్.వి. శ్రావణ్ కుమార్ ప్రారంభించారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ సామ్కోషి మాట్లాడుతూ... లోక్ అదాలత్‌లు ఇరు వర్గాలకు సత్వర, తక్కువ ఖర్చుతో కూడిన న్యాయం అందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.

పీటీసీ, మహబూబ్‌నగర్

**నాగర్ కర్నూల్-కలెక్టర్**

రైతులు కేవలం సంప్రదాయ వరి సాగుపైనే ఆధార పడకుండా, ఆధునిక పద్ధతుల్లో లాభదాయకమైన పంటల వైపు దృష్టి సారించాలని ఈరోజు నాగర్‌కర్నూల్ జిల్లా పాలెం కృషి విజ్ఞాన కేంద్రం (KVK) ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్ మేళాలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. అధిక సాంద్రత పత్తి సాగు చేయడం వల్ల తక్కువ సమయంలో మేలైన దిగుబడితో పాటు అధిక లాభాలు పొందవచ్చని వివరించారు.

పీటీసీ, నాగర్ కర్నూల్